ఐఐటి జెఇఇ 2009

ర్యాంకుల విశ్లేషణ

దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలైన ఐఐటిలలో సీటు సాధించాలని ప్రతి విద్యార్థి కలలు కంటాడు. అలాగే ఇంటర్‌తోపాటు రెండేళ్ల ఐఐటి ఓరియెంటెడ్ శిక్షణతో తీవ్రంగా కృషిచేస్తాడు. ఐఐటి-జెఇఇ 2010 ప్రవేశపరీక్ష తేది ఏప్రిల్ 11గా ఖరారు అయ్యింది. అటు విద్యార్థుల్లోను, తల్లిదండ్రుల్లోను ఉత్కంఠ పెరుగుతుంది. ప్రవేశపరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులకు దేశంలోని 15 ఐఐటిలతోపాటు ఐటి-బిహెచ్‌యు, ఐఎస్ఎంయు-ధన్‌బాద్‌లలో ప్రవేశం కల్పిస్తారు. ఐఐటి-జెఇఇ 2009 ప్రవేశ పరీక్షకు దేశవ్యాప్తంగా 3,84,977 మంది అభ్యర్థులు హాజరు కాగా 10,035 మంది ఉత్తీర్ణులయ్యారు. దేశంలోని ఐఐటిల్లోని 8295 సీట్లకు వచ్చే ఏడాది ఐదు లక్షలమంది హాజరవుతారని అంచనా. మన రాష్ట్రానికి చెందిన విద్యార్థులు అరవైవేల మంది హాజరు కాగా 2000 సీట్లు సాధించి అగ్రస్థానంలో నిలిచారు. ఐఐటి-జెఇఇ 2010 పరీక్షకు రాష్ట్రం నుంచి ఒకలక్ష మంది హాజరవుతారని అంచనా.

అర్హతలు : మేథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులతో ఇంటర్మీడియెట్‌లో 60% మార్కులు పొంది ఉండాలి.

వయస్సు: గరిష్టంగా 25 సంవత్సరాలు ఉండాలి.

అవకాశం: రెండుసార్లు మాత్రమే.

పరీక్ష విధానం : దీనిలో రెండు పేపర్లు ఉంటాయి. తప్పు సమాధానానికి నెగెటివ్ మార్కు ఉంటుంది.

కటాఫ్ మార్కులు ఎలా నిర్ణయిస్తారు

ఐఐటిలలో కటాఫ్ మార్కులు రెండు విధాలుగా నిర్ణయిస్తారు.

1. సబ్జెక్టువారీ గరిష్ఠ మార్కులను సాధించిన చివరి 20% అభ్యర్థుల మార్కులను పరిగణనలోకి తీసుకుంటారు.
2. సబ్జెక్టువారీ కనిష్ఠ మార్కులను సాధించిన మొదటి 20% అభ్యర్థుల మార్కులను పరిగణనలోకి తీసుకుంటారు.

ఎన్ని మార్కులకు సీటు?

- 60% నుంచి 70% మార్కులు సాధిస్తే కోరుకున్న ఐఐటిలో కోరుకున్న బ్రాంచ్ పొందవచ్చు.
- 40% నుంచి 50% మార్కులు సాధిస్తే ఏదో ఒక ఐఐటిలో సీటు సాధించవచ్చు.

గత ఏడాది

	పరీక్షకు హాజరైనవారు	ఉత్తీర్ణులైనవారు
ఓబిసి	1,04,045	1,930
ఎస్సీ	36,117	967
ఎస్టీ	12,484	2,208

మెరిట్ లిస్ట్ తయారుచేసే విధానం

ఫిజిక్స్, మేథ్స్, కెమిస్ట్రీల్లో పేపర్-1, 2 రెండూ రాసిన అభ్యర్థుల మార్కులను మాత్రమే మెరిట్ లిస్ట్ కోసం పరిగణనలోకి తీసుకుంటారు. ఈ మూడు సబ్జెక్టుల్లోని అభ్యర్థుల మొత్తం మార్కుల ఆధారంగా సగటు మార్కులు నిర్ణయిస్తారు.

ర్యాంకింగ్‌కు కనీస అర్హత మార్కులు (ఎంక్యుఎంఆర్): ప్రతి సబ్జెక్టులో కనీస అర్హతలు సాధించిన అభ్యర్థులు మాత్రమే కాల్పిపై అవుతారు. పరీక్షకు హాజరైన అభ్యర్థులందరికీ సగటు స్కోర్ ఆధారంగా అభ్యర్థుల సగటును నిర్ధారిస్తారు. ఉదాహరణకు అభ్యర్థుల కెమిస్ట్రీ, మేథ్స్, ఫిజిక్స్‌ల్లో సగటు 10.44, 10.12, 7.81 అయితే అభ్యర్థులు ర్యాంక్ సాధించాలంటే కెమిస్ట్రీ, మేథ్స్, ఫిజిక్స్‌ల్లో కనీసం 11, 11, 8 మార్కులు సాధించాలి. ఒకవేళ సమాన స్కోరు వస్తే ముందుగా కెమిస్ట్రీ తరవాత మేథ్స్, ఫిజిక్స్‌లలో వచ్చిన సగటు మార్కుల ఆధారంగా ర్యాంకును కేటాయిస్తారు.

కామన్ మెరిట్ లిస్ట్ (సిఎంఎల్): ఎంక్యుఎంఆర్ ఆధారంగా సిఎంఎల్‌ను తయారు చేస్తారు. ప్రస్తుత సంవత్సరం సిఎంఎల్‌లో 8,295 మంది అభ్యర్థులున్నారు. వీరిలో చివరి అభ్యర్థి సాధించిన మార్కులు కటాఫ్ మార్కులు అవుతాయి. ఈ సంవత్సరం మెరిట్ లిస్ట్‌లో ఉన్న చివరి అభ్యర్థి సాధించిన మార్కులు 178. దీనినే సిఎంఎల్ కటాఫ్ స్కోర్ అంటారు.

కేటగిరీ మెరిట్ లిస్ట్: ఓబిసి, ఎస్సీ, ఎస్టీ, పిడి అభ్యర్థులకు విడివిడిగా తయారుచేసే మెరిట్‌లిస్ట్‌ను కేటగిరీ లిస్ట్ అంటారు.

ప్రిపరేటరీ మెరిట్ లిస్ట్: ఈ కోర్సులకు అభ్యర్థుల ఎంపిక కోసం ఎస్సీ, ఎస్టీ, పిడి అభ్యర్థులతో తయారుచేసే లిస్ట్‌ను ప్రిపరేటరీ మెరిట్ లిస్ట్ అంటారు. ఈ మెరిట్ లిస్ట్‌లో అభ్యర్థులు ఖాళీ సీట్ల కన్నా 1.5 రెట్లు ఎక్కువగా ఉంటారు.

కె.లలిత్‌కుమార్
iitjeeforumap@gmail.com

ఎక్స్‌టెండెడ్ మెరిట్ లిస్ట్: జనరల్, ఓబిసి, ఎస్సీ, ఎస్టీ, పిడి అభ్యర్థుల వివరాలతో ఎక్స్‌టెండెడ్ మెరిట్ లిస్ట్ తయారుచేస్తారు. ఈ లిస్ట్‌ల ఆధారంగా అభ్యర్థులకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ టెక్నాలజీ ఐఐఎస్‌టి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం టెక్నాలజీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేరీటైమ్ స్టడీస్ వంటి సంస్థల్లో అడ్మిషన్లకు అవకాశం కల్పిస్తారు. ప్రధాన మెరిట్ లిస్ట్‌కు ఆరురెట్లు అధికంగా దీనిలోని అభ్యర్థుల సంఖ్య ఉంటుంది.

మార్కుల వివరాలు

ర్యాంకింగ్‌కు కనీస అర్హత మార్కుల (ఎంక్యుఎంఆర్) వివరాలు

మెరిట్ లిస్ట్	ఎంక్యుఎంఆర్			సరాసరి కటాఫ్
	కెమిస్ట్రీ (160)	మేథ్స్ (160)	ఫిజిక్స్ (160)	మార్కులు
జనరల్ (సిఎంఎల్)	11	11	8	178
ఓబిసి	10	10	8	161
ఎస్సీ	6	6	4	89
ఎస్టీ	6	6	4	89
పిడి	6	6	4	89

జెఇఇ మెరిట్ లిస్ట్‌లో గరిష్ఠ, కనిష్ఠ మార్కుల వివరాలు

	గరిష్ఠ మార్కులు				కనిష్ఠ మార్కులు			
మెరిట్ లిస్ట్	కెమిస్ట్రీ	మేథ్స్	ఫిజిక్స్	సరాసరి	కెమిస్ట్రీ	మేథ్స్	ఫిజిక్స్	సరాసరి
జనరల్ (సిఎంఎల్)	122	153	149	424	72	31	75	178
ఓబిసి	126	143	144	413	66	63	32	161
ఎస్సీ	115	100	111	326	43	41	5	89
ఎస్టీ	106	118	95	319	25	40	24	89
పిడి	115	87	87	289	20	36	33	89

వివిధ సబ్జెక్టుల్లో అభ్యర్థుల గరిష్ఠ, కనిష్ఠ మార్కుల వివరాలు

	కెమిస్ట్రీ		మేథ్స్		ఫిజిక్స్	
మెరిట్ లిస్ట్	గరిష్ఠం	కనిష్ఠం	గరిష్ఠం	కనిష్ఠం	గరిష్ఠం	కనిష్ఠం
జనరల్ (సిఎంఎల్)	132	11	156	12	156	15
ఓబిసి	131	14	145	14	149	15
ఎస్సీ	115	7	119	6	124	4
ఎస్టీ	106	8	118	6	103	4
పిడి	115	11	115	6	110	6

ఎక్స్‌టెండెడ్ మెరిట్ లిస్ట్‌ల్లో సరాసరి కటాఫ్ మార్కుల వివరాలు

మెరిట్ లిస్ట్	జనరల్ (సిఎంఎల్)	ఓబిసి	ఎస్సీ	ఎస్టీ	పిడి
సరాసరి కటాఫ్	56	62	17	16	17

వివిధ కేటగిరీల అభ్యర్థుల సరాసరి మార్కుల వివరాలు

కామన్ మెరిట్ లిస్ట్

ర్యాంక్	సరాసరి మార్కులు	ర్యాంక్	సరాసరి మార్కులు
1	424	4001	216
501	302	4501	211
1001	278	5001	205
1501	262	5501	200
2001	249	6001	196
2501	239	6501	191
3001	230	7001	187
3501	223	7501	184
		8001	180
		8295	178

ఓబిసి కేటగిరీ

ర్యాంక్	సరాసరి మార్కులు	ర్యాంక్	సరాసరి మార్కులు
1	413	1001	194
101	282	1101	190
201	260	1201	186
301	244	1301	181
401	231	1401	177
501	223	1501	174
601	216	1601	171
701	210	1701	167
801	204	1801	164
901	199	1901	161
		1930	161

ఎస్సీ కేటగిరీ

ర్యాంక్	సరాసరి మార్కులు	ర్యాంక్	సరాసరి మార్కులు
1	326	501	112
101	170	601	105
201	146	701	99
301	132	801	95
401	121	901	91
		967	89

ఎస్టీ కేటగిరీ

ర్యాంకు	సరాసరి మార్కులు	ర్యాంకు	సరాసరి మార్కులు
1	319	1	289
101	114	101	108
201	91	138	89
208	89		

పిడి కేటగిరీ

యానిమేషన్‌లో బిఎఫ్ఎ

జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీతో కలిసి హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్‌లో గల ఎరీనా యానిమేషన్ బిఎఫ్ఎ యానిమేషన్ కోర్సును అందిస్తోంది. మోడలింగ్ అండ్ టెక్స్‌ట్యూరింగ్, లైటింగ్ అండ్ రెండరింగ్, రిగ్గింగ్ అండ్ యానిమేషన్, కంపోజిటింగ్ అండ్ విజువల్ ఎఫ్ఎక్స్ స్పెషలైజేషన్లు ఉన్నాయి. నాలుగేళ్ల ఈ కోర్సుకు ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులు అర్హులు. కోర్సులో ప్రవేశానికి ఉద్దేశించిన పరీక్ష అక్టోబర్ 11న జరుగుతుంది. అసక్తి ఉన్న అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. కార్యాలయం నుంచి స్వయంగా పొందవచ్చు. మరిన్ని వివరాలకు ఎరీనా యానిమేషన్, నాలుగో ఫ్లోర్, సాయి టవర్స్, మెయిన్ రోడ్ దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ -26 (ఫోన్ 040 - 24052277, 24042343, 9849552220) చిరునామాలో సంప్రతించవచ్చు. వెబ్‌సైట్: http://jnafau.ac.in

ఫైనాన్షియల్ మార్కెట్స్

నవీ ముంబైలోని ఐటిఎం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్షియల్ మార్కెట్స్ రెండేళ్ల కాలవ్యవధి కలిగిన ఫుల్‌టైమ్ పిజిడిఎం కోర్సును ఆఫర్ చేస్తోంది. సాధారణ బిజినెస్ స్కూళ్ల నుంచి వచ్చే అభ్యర్థులకు భిన్నంగా ఉండేలా తర్ఫీదు ఇక్కడ ఫైనాన్షియల్ మార్కెట్స్‌పై విస్తృత అవగాహన కల్పిస్తారు. కనీసం 50 శాతం మార్కులతో ఏ డిసిప్లైయిన్‌లోనైనా డిగ్రీ ఉత్తీర్ణులు ఈ కోర్సు చేసేందుకు అర్హులు. క్యాట్ స్కోర్ సైతం పొందాలి. అయితే జిమ్యాట్, ఎక్స్‌ఎటి, మ్యాట్, సెట్ తదితరాల స్కోరునూ పరిగణనలోకి తీసుకుంటారు. ఇవేమీ లేకుంటే



ఐటిఎం ఎంట్రెన్స్ టెస్ట్ రాయాలి. సంస్థ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు తదితర వివరాల కిట్ పొందవచ్చు. పూర్తి చేసిన దరఖాస్తుకు రూ.వెయ్యికి తీసుకున్న డిడి లేదా చెక్ జత చేసి పంపుకోవాలి.
సంస్థ చిరునామా: ఐటిఎం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్షియల్ మార్కెట్స్, 25 అండ్ 26, ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, సెక్టర్ 4, ఖర్గర్ (ఇ), నవీ ముంబై - 410 210 **వెబ్‌సైట్:** www.itm.ac.in/ifm
anitalewis@itm.edu/deepas@itm.edu/
admissions@itm.edu

ఐఎఫ్ఎంఆర్

చెన్నైలోని ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ ఫైనాన్స్/ మార్కెటింగ్/ ఐటి అండ్ ఆపరేషన్స్/ హెచ్‌ఆర్ అలాగే ఫైనాన్షియల్ ఇంజనీరింగ్, డెవలప్‌మెంట్ అండ్ సస్టయిన బుల్ ఫైనాన్స్‌లలో పిజిడిఎం కోర్సులు అందిస్తోంది. 1970లో ఏర్పాటైన ఈ సంస్థకు ఐసిఐసిఐ, కొఠారీ తదితర బిజినెస్ హౌస్‌ల మద్దతు ఉంది. ఏ డిసిప్లైయిన్‌లోనైనా డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు. టెన్త్ నుంచి డిగ్రీ వరకు ప్రథమశ్రేణి మార్కులు పొంది ఉండాలి. క్యాట్/ ఎక్‌ఎటి/ జిమ్యాట్‌లో సాధించిన ర్యాంకు ఆధారంగా సీటు ఇస్తారు. దరఖాస్తులను వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. చెన్నైలో చెల్లే విధంగా ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ పేర రూ.1200కి తీసుకున్న డిడి, అభ్యర్థన ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్, 24 కొఠారీ రోడ్, నుంగమ్‌బాకమ్, చెన్నై - 34 చిరునామాకు పంపి దరఖాస్తు పొందవచ్చు.
వెబ్‌సైట్: www.ifmr.ac.in/ip

డాక్టర్ టి.సాయిలు

భారత ఆర్థిక వ్యవస్థ
ఆర్థిక సంస్కరణలు

గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్ష సిలబస్‌లో భారత ఆర్థిక వ్యవస్థ విభాగం లో ప్రత్యేకంగా పేర్కొన్న అంశాల్లో ముఖ్యమైనది 'ఆర్థిక సంస్కరణలు'.

ఆర్థిక సంస్కరణలు ఒక నిరంతర ప్రక్రియ. కనుక అభ్యర్థి ఈ అంశంపై చాలా జాగరూకతతో వ్యవహరించాలి. ఆర్థిక సంస్కరణల నేపథ్యాన్ని, దానిలోని ప్రధాన విభాగాలను విడివిడిగా అర్థంచేసుకునే ప్రయత్నం చేయాలి. ఈ అంశాన్ని సరిగా అర్థంచేసుకున్న అభ్యర్థి గ్రూప్-1 మౌఖిక పరీక్షనే కాదు సివిల్ సర్వీస్ మౌఖిక పరీక్షను కూడా ధైర్యంగా ఎదుర్కొనగలడు.

ఆర్థిక సంస్కరణల నేపథ్యం

స్వాతంత్ర్యానంతరం భారతదేశం ప్రణాళికబద్ధంగా అభివృద్ధి సాధించాలని, సామ్యవాద తరహా సమాజ స్థాపన దృష్ట్యా బలమైన ప్రభుత్వరంగం ఉండాలని ఆదాయ, సంపద, పంపిణీ కొద్దిమంది చేతిలో కేంద్రీకృతం కాకూడదంటే ప్రైవేటురంగంపై ప్రభుత్వ అదుపు ఉండాలని, ఆర్థిక వలస వాదానికి భవిష్యత్తులో అవకాశం ఉండకుండా విదేశీ పెట్టుబడులపై స్వదేశీ నియంత్రణ అవసరమని భావించారు. భారత రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల్లో కూడా ప్రైవిధంగానే దార్శనికత ఉండటం వల్ల ఆ దృక్పథంతో విధానాలు రూపొందించి అమలుపరిచే ప్రయత్నం జరిగింది.

బలమైన ప్రభుత్వరంగం కోసం 1956 పారిశ్రామిక విధాన తీర్మానంలో '17' పరిశ్రమలను ప్రభుత్వ గుత్తాధిపత్యంలో ఉంచారు. ప్రైవేటురంగం అనేకరకాల నియంత్రణలకు లోబడి మాత్రమే తన కార్యకలాపాలను సాగించే అవకాశం కల్పించింది. ప్రైవేటురంగంలో ఉత్పత్తి కోసం పారిశ్రామిక లైసెన్స్, స్థాపన కోసం ప్రాంతీయ లైసెన్స్, సాంకేతిక పరిజ్ఞానం దిగుమతిపై ఆంక్షలు, విదేశీ సాంకేతిక నిపుణులను నియంత్రించుకోవడంపై ఆంక్షలు, ఆస్తుల వివరణపై ఆంక్షలు ఉండేవి. ఇలా అనేకరకాల నియంత్రణల చట్రంలో

బయటకు వచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో అవి డిమాండ్‌ను సృష్టించుకోలేకపోయాయి. అనేక నియంత్రణల కారణంగా విదేశీ పెట్టుబడిదారులు మన దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపకపోవడం, భారీ యంత్రాలు, క్రూడాయిల్‌ను మన దేశం తప్పనిసరిగా దిగుమతి చేసుకోవాల్సి రావడంలో దేశం విదేశీ మారకద్రవ్య నిల్వల కొరత సమస్య ఎదురైంది. ఈ సమస్య చిలికి, చిలికి గాలివానలా మారింది. ఓ పక్క చేసిన అప్పులను తీర్చడానికి, మరో పక్క క్రూడాయిల్ దిగుమతికి విదేశీ మారకద్రవ్య నిల్వలు పెద్దఎత్తున అవసరమయ్యాయి. ఆ పరిస్థితుల్లో ప్రభుత్వం దగ్గర 1991 సంవత్సర ఆరంభంలో కేవలం వెయ్యి మిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్య నిల్వలు మాత్రమే ఉన్నాయి.

ఈ నిల్వలు వారంరోజుల దిగుమతులకు సరిపోవు సరికదా, అప్పు వాయిదా చెల్లించకపోతే అంతర్జాతీయంగా పరువు పోయే పరిస్థితి తలెత్తింది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రస్తుత ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్‌ను ఆర్థికమంత్రిగా ఎంచుకున్నారు అప్పటి ప్రధాని పి.వి.నరసింహారావు. వీరిద్దరి ఆలోచన ప్రపంచబ్యాంకుకు దార్శనికతల అనుసంధాన ఫలితమే 'భారత దేశంలో ఆర్థిక సంస్కరణల ఆరంభం'.

1991లో నూతన ఆర్థిక విధాన తీర్మానం జరిగింది. ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగం పాత్రను పరిమితం చేయాలని సంకల్పించారు. ప్రభుత్వ రంగానికి రిజర్వు చేసే వస్తువుల సంఖ్యను తగ్గించారు. ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ ఆరంభించారు. లైసెన్స్ విధానాన్ని సరళీకరించారు. పరిశ్రమల స్థల నిర్ణయంలో స్వేచ్ఛను ప్రసాదించారు. సంస్థల ఆస్తుల పరిమితిని తొలగించారు. విదేశీ పెట్టుబడుల పరిమితిని పెంచారు. విదేశీ సాంకేతిక పరిజ్ఞానం, విదేశీ వస్తువుల రాకపై గల ఆంక్షలను ఎత్తివేశారు. విదేశీ వస్తువులపై గల దిగుమతి సుంకాలను గణనీయంగా తగ్గించారు.

ప్రైవేటురంగంపై గల నియంత్రణల సడలింపును సరళీకరణ (లిబరలైజేషన్(2)) గా, ప్రభుత్వరంగం తనను తాను కుదించుకుంటూ ప్రభుత్వరంగ సంస్థలను అమ్మివేస్తూ, ప్రైవేటురంగానికి ఆర్థికవ్యవస్థలో పెద్దపీట వేయడాన్ని ప్రైవేటీకరణ(పి)గా, విదేశీ పెట్టుబడులను, విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని, విదేశీ వస్తువులను, విదేశీ మానవ వనరులను స్వేచ్ఛగా అనుమతించడాన్ని ప్రపంచీకరణ (గ్లోబలైజేషన్(జి))గా పేర్కొన్నారు.

ఈ 'ఆర్థిక సంస్కరణలను' సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విధానాలు అని కూడా అంటారు. ఆర్థిక సంస్కరణల సమగ్ర అవగాహనకు వాటిని ప్రభుత్వరంగ సంస్కరణలు, పారిశ్రామికరంగ సంస్కరణలు, విదేశీ రంగ సంస్కరణలు, విత్తరంగ సంస్కరణలు, ద్రవ్యరంగ సంస్కరణలు అనే శీర్షికల కింద వివరంగా అధ్యయనం చేయాలి.

గ్రూప్- 1స్క్రీనింగ్ టెస్ట్

ప్రైవేటు రంగాన్ని ఉంచారు. అంతేకాదు ప్రైవేటురంగంలో నడుస్తున్న ఏ సంస్థలనైనా, ఎప్పుడైనా స్వాధీనం చేసుకొనే అధికారాన్ని ప్రభుత్వం వదులుకోలేదు. ప్రైవేటురంగానికి వదిలివేసిన అంశాల్లో కూడా అవసరమైతే జోక్యం చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం తన దగ్గర ఉంచుకుంది.

విదేశీ పెట్టుబడిని 50శాతం లోపు మాత్రమే ఆహ్వానించారు. విదేశీ వస్తువుల రాకపై పరిమాణాత్మక ఆంక్షలతోపాటు 200 శాతం కంటే ఎక్కువ దిగుమతి సుంకాలను విధించేవారు. మొత్తమ్మీద రాజ్యం ప్రధాన పాత్ర వహించే సామ్యవాద తరహా సమాజ స్థాపనకు పైవాటిని సాధనాలుగా భావించారు. రాజ్యాంగ నిర్దేశిక నియమాల వెలుగులో రూపొందిన పై విధానాలు స్ఫూర్తిదాయకంగా ఉన్నా, ఆచరణ కోసం కావల్సిన 'ఇచ్ఛ'లో ఉన్న నిర్లిప్తతకు అవినీతి తోడుకావడంతో భారత ఆర్థిక వ్యవస్థ అంతర్జాతీయ ఆర్థిక వాతావరణంలో కుదేలైంది.

బలమైన ప్రభుత్వరంగం భావన ప్రభుత్వానికి భారంగా మారింది. ఆలస్యం, అలసత్వం, నాణ్యతలేమి ప్రభుత్వ రంగాన్ని ఆవరించాయి. ఆలస్యం, అవినీతి కలయికలతో అధిక వ్యయం జరిగి అధిక ధరలు, నాణ్యత తక్కువ గల వస్తువులు

చుక్కాని

చుక్కా రామయ్య

ప్రీ-ప్రైమరీ విద్యలో అసమానతలు

క్యూబా పది మిలియన్ల జనాభా గల దేశం. దీనిని నియంత్రించడం పెద్ద సమస్య కాదు. క్యూబా విముక్తికి ముందు అందరికీ ఇళ్లు లేవు. హెల్త్‌కేర్, విద్యా సౌకర్యాలు లేవు. క్యూబా విముక్తి తరవాత అందరికీ సమానమైన ఆర్థిక, పరిస్థితి కల్పించారు. ఎన్నో స్కూళ్లు నిర్మించారు. సమానమైన అవకాశాలు కల్పించారు. అయినప్పటికీ చదువులో ఆచరణ సమానంగా లేకపోవడానికి కారణాలు ఏమిటని అక్కడి విద్యారంగ నిపుణులు ఆలోచించారు. దానికి గల కారణాలు కనుగొన్నారు.

ప్రీ ప్రైమరీ విద్య సంపన్న వర్గాలకు అందుబాటులో ఉంది. ఇతర వర్గాలకు ప్రీ ప్రైమరీ విద్య అందడంలేదు. ఈ అసమానతలే పిల్లల్లో జీవితాంతం ఉంటాయి. చిన్నప్పుడు పిల్లల్లో అసమానతలు ఎలా ఉంటాయన్న ప్రశ్న ఉద్భవిస్తుంది. శారీరకంగా పుష్టికరంగా లేకపోవడం. పిల్లల్లో సహజాతాలు ఎదిగే కాలంలో పౌష్టికాహారం లేకపోవడం వల్ల అనేక రకాల బలహీనతలు ఏర్పడతాయి. తల్లి గర్భంలో బిడ్డకు మంచి ఆహారం అందాలి. తల్లి ఆరోగ్యంగా ఉండాలి. మన దగ్గర కూడా అంగన్‌వాడీలు నెలకొల్పాం. ప్రీ ప్రైమరీ విద్యకు బాల్‌వాడి, అంగన్‌వాడి, నర్సరీ స్కూళ్లు, కిండర్ గార్డెన్ స్కూళ్లు, మాంటిస్సోరి స్కూళ్లు ఉన్నాయి. పిల్లలకు రెండున్నర నుంచి ఆరు సంవత్సరాల వయసులో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ వయసు విద్యా రంగానికి అత్యవసరమైనదని కొఠారి కమిషన్ తెలియచేసింది.

పిల్లల ఇంటి వాతావరణంలోనే అసమానతలున్నాయి. ఇంటి వాతావరణం మనిషి రూపురేఖలను తీర్చిదిద్దుతుంది. ఇంటి వాతావరణంలోనే తేడా ఉంటే పిల్లల ఎదుగుదలలో కూడా తేడా ఉంటుంది. ఒకరు గుడిసెలో పెరిగితే మరొకరు మేడలో పెరుగుతున్నారు. ఈ ఇద్దరి ఆలోచనా విధానంలోనే తేడా కనిపిస్తుంటుంది. ఎవరైతే మంచి ఆర్థిక, సామాజిక వాతావరణ వ్యవస్థలో పెరుగుతారో, ఎవరికైతే మంచి ప్రోత్సాహం దొరుకుతుందో ఈ రకమైన పిల్లల్లో ప్రతిభ ఎక్కువగా ఉన్నట్లు కూబ్యా విద్యా పరిశోధకుల సర్వేలో తేలింది. అందువల్ల క్యూబాలో ప్రీ ప్రైమరీ విద్యను తప్పనిసరి విద్యగా చట్టం చేశారు.

వయోజన విద్య విషయంలో కూడా క్యూబా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. ప్రీ ప్రైమరీ విద్య ఎంతో కీలకమైంది. ఈ విషయంలో వైఫల్యం చెందిన దేశాలు తీవ్రమైన నష్టాన్ని చవిచూశాయి. చదువుకున్న తల్లిదండ్రుల పిల్లల పెంపకం, చదువుకోని తల్లిదండ్రుల పెంపకంలో చాలా తేడా ఉంటుంది. తల్లిదండ్రులను బట్టి కూడా ప్రీ ప్రైమరీ విద్య ఆధారపడి ఉంటుంది.

కుటుంబంలో తల్లి చదువుకున్నట్లయితే ఆమె ఆలోచ

విద్యాలయంలోని ప్రతి గ్రాడ్యుయేట్ ఒక 30 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయాలని క్యూబా నిర్ణయించింది. ఈ అంశాన్ని ఆ దేశం మిషన్‌గా తీసుకుంది. దీనివల్ల క్యూబాలో 1960 కంటే ముందే విద్యకు చక్కటి పునాది వేసుకోగలిగింది.

మనం ఈ రెండింటి మీద నిర్లక్ష్యం చేశాం. కేరళలో క్రిస్టియన్ మిషనరీలు వయోజన విద్యపై దృష్టి సారించారు. కేరళ సామాజిక ప్రగతి ఇతర రాష్ట్రాలకంటే భిన్నంగా కనిపిస్తుంది. దీనిని గమనించి వియత్నాంలో హోచిమిన్ ఆ పని చేశాడు. వియత్నాంలో పిల్లలందరికీ పలకలు లేకపోతే పశువుల శరీరాలను పలకలుగా మార్చాడు. మన దేశంలో మహాత్మాగాంధీ వయోజన విద్యకు ఎంతో ప్రాధాన్యతనిచ్చారు. చైనాలో అన్ని విశ్వవిద్యాలయాల విద్యార్థులను మావో గ్రామాలకు తరలించి వయోజన విద్యావ్యాప్తికి కృషి చేశారు.

మనం 1947 నుంచి ప్రీ ప్రైమరీపై నిర్లక్ష్యం వహించాం. అంబేద్కర్ సమాజానికి ఇచ్చిన హామీని బిజెపి ప్రభుత్వం కత్తిరించేసింది. దీనిని గమనించే 1 నుంచి 14 సంవత్సరాల వరకు పిల్లలందరికీ ఉచిత విద్య హక్కు కల్పించాలని అంబేద్కర్ చెప్పారు. బిజెపి దానిని 6 నుంచి 14 సంవత్సరాలకు తగ్గించింది. ప్రీ ప్రైమరీ విద్య మన దేశంలో ఆది నుంచి అసమానతలకు గురవుతూ వస్తోంది. అసమానతలనే పునాదులపై ఏర్పడిన ఇళ్లు ఆ తీరులోనే ఉంటాయి. అందుకు మన విద్యారంగం అద్దం పడుతుంది.